TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in

PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 121 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

వైఎస్ పేదల కోసం గుర్తించిన
స్థలాలు నెల రోజుల్లో ఇస్తాం

- 2024లో రాష్ట్ర ప్రభుత్వం సర్వే పూర్తి చేసి, ఆవాస్ యోజన అర్హత కలిగిన 11,56,929 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం
- రాష్ట్ర ప్రభుత్వం 8 లక్షల ఇళ్లకు రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తోంది
- భవిష్యత్‌లో అర్హులకు మూడు, నాలుగో విడతలో కూడా ఇళ్లు ఇవ్వాలని ఆలోచిస్తోంది
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

‘సర్’తో ప్రమాదం!

- ఈ ప్రమాదం వెనుక ఉన్న ఆంతర్యాన్ని నేతలు గ్రహించాలి
- ‘సర్’ ప్రక్రియను తీవ్రంగా పరిగణించాలి..అర్హులైన వారి ఓట్లు కాపాడాలి
- దేశ వ్యాప్తంగా 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయి
- ఓట్ల తొలగింపు ప్రమాదం మన దరిదాపులకు రానీయొద్దు
- ఎమ్మెల్యేగా గెలవాలనుకునే ప్రతి ఒక్కరూ దీన్ని సీరియస్‌గా తీసుకోవాలి
- శాసనసభ జరగకుండా ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన కుట్ర
- అసెంబ్లీ ఘటనలపై ఫ్లాష్ సర్వేలో కాంగ్రెస్‌కు చాలా పాజిటివ్‌గా వచ్చింది
- సభ జరిగినన్ని రోజులూ కాంగ్రెస్ సభ్యులు పూర్తిగా హాజరు కావాలన్న సీఎం

హైదరాబాద్

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా ఎక్కడో ఏదో ప్రమాదం పొంచి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రమాదం వెనుక ఉన్న ఆంతర్యాన్ని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు గ్రహించాలని చెప్పారు. ఎస్ఐఆర్‌ను చాలా సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. ఈ విషయం ఇప్పటికే పలుమార్లు చెప్పానని, ఎమ్మెల్యేగా గెలవాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను - మిగతా 7లో

ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

- సర్వం సిద్ధమన్న ప్రధాని మోదీ
- ఈ వారాంతంలో ఢిల్లీ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- సర్వం సిద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్
- హాజరుకానున్న రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్
- రాజధానిలో 15,000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- భారత్‌కు ఇది నాలుగోసారి అధ్యక్ష బాధ్యత

ఫ్యూచర్ లేని సిటీ

- ఫ్యూచర్ లేని సీఎం తన సోదరులతో కలిసి రియల్ ఎస్టేట్ నాటకం ఆడుతున్నారు
- ఇందులో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు..బలి పశువులు కావొద్దు
- టెస్సెరాక్ట్ కంపెనీకి ఏటా రూ.లక్ష కూడా టర్నోవర్ లేదు
- రూ.250 కోట్లు విలువ చేసే భూములను రూ.7 కోట్లకే కట్టబెట్టడంపై కోర్టులను ఆశ్రయిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మహేశ్వరంలో టెస్సెరాక్ట్ కంపెనీకి కేటాయించిన భూమిని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

అంతరిక్షం అందరిదీ,.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి

- పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌లో మోదీ వర్చువల్ ప్రసంగం
- అంతర్జాతీయ చట్టాల ఆధారంగా సురక్షిత, శాంతియుత, సుస్థిర అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు
- ‘శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది
- ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది

చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం

- కార్గో నౌకలో 20 మంది మృతి
- చైనాలోని కింగ్‌డావో షిప్‌యార్డ్‌లో కార్గో నౌకలో భారీ అగ్నిప్రమాదం
- ఈ దుర్ఘటనలో 20 మంది సిబ్బంది మృతి, ఐదుగురు గల్లంతు
- మరమ్మతుల కోసం ఆగిన ‘ఓషన్ మెలోడీ’ నౌకలో ఘటన
- సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశం

నినాదాల హోరు.. పాటల జోరు

- శాసనమండలిలో బీఆర్ఎస్ సభ్యుల నిరసన
- ‘22ఏ’పై వాయిదా తీర్మానం ఇచ్చిన విపక్ష ఎమ్మెల్సీలు
- ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు పట్టు...
- వాయిదా తీర్మానం తిరస్కరించినట్లు చైర్మన్ ప్రకటన
- నిరసనగా వాకౌట్ చేసిన బీఆర్ఎస్ సభ్యులు

హైదరాబాద్

బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు...నిరసన పాటలతో గురువారం శాసన మండలిలో గందరగోళం నెలకొంది. నిషేధిత భూముల (22ఏ) అంశంపై చర్చకు వాయిదా తీర్మానం ఇచ్చిన విపక్ష సభ్యులు దానిపై చర్చకు పట్టుబట్టారు. చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఈ వాయిదా తీర్మానాన్ని అనుమతించకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోడియం వైపు దూసుకొచ్చి నినాదాలు, నిరసన పాటలతో హోరెత్తించారు. తీర్మానం తిరస్కరిస్తున్నట్లు చైర్మన్ ప్రకటించడంతో నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. గురువారం మండలి ప్రారంభమైన వెంటనే చైర్మన్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. అయితే 22ఏ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానం చర్చకు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షనేత సిరికొండ మధుసూదనాచారి నేతృత్వంలో - మిగతా 7లో

18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం

- కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు
- పిల్లల ఆన్‌లైన్ భద్రతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- మైనర్లు సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించడంపై రక్షణ చర్యలు కోరుతూ పిటిషన్
- దీనిపై కేంద్రానికి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

జల విద్యుత్ ప్రాజెక్టులపై సోలార్ విద్యుత్

- నీటిపారుదల, విద్యుత్ శాఖల సమన్వయ కృషి
- సభలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి
- సాధారణ సోలార్ ప్రాజెక్టులతో పోలిస్తే ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు వ్యయం ఎక్కువ అవుతుంది
- సౌర విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం

హైదరాబాద్

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని సౌర విద్యుత్, జలాశయాలపై తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శాసనసభలో గురువారం ఎమ్మెల్యేలు మదన్‌మోహన్‌రావు, కసిరెడ్డి నారాయణరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రాజెక్టులకు సంబంధించి విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని - మిగతా 7లో

రిజిస్టర్డ్ పార్టీగా టీవీకే ఈసీ అధికారిక గుర్తింపు

- ప్రజలకు విజయ్ కృతజ్ఞతలు
- తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు ఎన్నికల సంఘం గుర్తింపు
- తమిళనాడు, పుదుచ్చేరిలో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా గుర్తింపు

ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలి....

ప్రభుత్వానికి విజ్ఞప్తి.....

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి:

గ్రామీణ, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని టీఆర్పీఎస్ ఆర్ఎంపీ పీఎంపీ సీపీ ఈపీ సంఘం ప్రతినిధులు కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, జీహెచ్ఎంసీ అధ్యక్షులు ఎండీ జఫ్ఫార్, మహిళా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి జయశ్రీ, బుచ్చిబాబు, డా.నందిని, డా ఖాన్ సాబ్,డా. చారీ, డా. శివరాజ్, డా అనిల్, డా. రాజు, డా. శ్రీనివాస్, డా పుందరికం, డా. అఖిల్ సాబ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, జీవో 1273, జీ. ఓ.,428 జీ ఓ , 429 జీ.ఓ ప్రకారం ప్రభుత్వానికి రుసుము చెల్లించి శిక్షణ పొందిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. “ఇటీవల ఫేక్ డాక్టర్లపై చర్యలు తీసుకుంటామని పోలీసులు, వైద్యాధికారులు ప్రకటించడంతో పలువురు ఆర్ఎంపీ, పీఎంపీలలో ఆందోళన నెలకొందని, వారికి మనోధైర్యం కల్పించేం దుకే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2008 యాక్ట్ ప్రకారం తెలంగాణ కూ చెందిన 18 వేయిల మంది ఆర్ఎంపీ, పీ ఎం పీ పట్టణ మరియు గ్రామీణ వైద్యులు గా ప్రధమ చికిత్స చేసే సేవకులుగా గుర్తింపు ఆనాడు వచ్చింది.దాని ప్రకారం పారామెడికల్ పై సుమారుగా 40 వేయిల మంది ఆర్ఎంపీ,పీఎంపీ పట్టణ గ్రామీణ వైద్యులు గవర్నమెంట్ కూ 200 రూ, కట్టి వెయ్యి గంటలు సంవత్సరం పాటు శిక్షణ పొందినారు! ఇంకా కొందరు

వెయిటింగ్ లిస్టులో ఉన్నారు! ప్రభుత్వము తక్షణమే ట్రైనింగ్ అయిన వారికి పరీక్ష పెట్టి సర్టిఫికేటు గుర్తింపు కార్డులు అందించాలని, మిగిలిన వారికి ట్రైనింగ్ ఇచ్చి పరీక్ష పెట్టి సర్టిఫికెట్ జారీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఐదు సంఘాలు ఏకతాటిపై కొచ్చి ఫెడరేషన్ గా ఏర్పాటయి,గ్రామీణ వైద్యుల పైన చేసే దాడులు, తనిఖీలు, కేసులు, అపి,పేరు మోసిన ఎం బీ బీ ఎస్ , పోలి క్లినిక్లు, హాస్పిటల్స్, దవాఖానాలను, అడిషనల్ క్వాలిఫికేషన్ పెట్టుకొని నడుపుతున్న వారిపైన ఇప్పటికీ ఒక కేసు కూడా బుక్కు కాలేదు, వారిపై ఎన్ఎంసి ఆడ ప్రకారం తనిఖీలు చేసుకోవచ్చు, కానీ పేదలకూ అతి తక్కువ ధరలతోటి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న ప్రజాసేవకులను కాదు అని డా ఎస్ వి ఆర్ అన్నారు. పట్టణ గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేసి, హింసించవద్దని, పోలీస్ కేసులతోటి ఇబ్బందులు పెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వైద్య వ్యవస్థ అప్పుడప్పుడు వచ్చింది కాదు తరతరాల నుంచి అనుభవ వైద్యులచే, ఎంతో గొప్పగా ఆనాటి నలభై ఏళ్ల నుంచి వస్తున్న వ్యవస్థ, మేము కోరేది ఏమనగా వైద్యంపై అవగాహనపరిచి, ఒక పరిధిని గీసి ఆ పరిధిలో వైద్యం చేయమని చెప్తే, చేయడానికి రాష్ట్రంలో ఉన్న అందరు ఆర్ఎంపీలు ముక్తకంఠంతోటి ఏకమై ఆ పరిధిలోనే పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.దయచేసి ప్రభుత్వం వైద్యశాఖ, తక్షణమే దీన్ని పరిగణలోకి తీసుకొని ఈ వృత్తిమీద ఆధారపడి ఉన్న ప్రజా వైద్య సేవకులకూ న్యాయం చేయాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ద్వారా గుర్తింపు కల్పించినట్లే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ గ్రామీణ వైద్యులను పల్స్ పోలియో, ఎయిడ్స్ అవగాహన, కుటుంబ నియంత్రణ, బోదకాలు వ్యాధులపై, మరి ఇతర ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలలో ప్రజా ఆరోగ్యమే సేవగా భావించే పేద వైద్య సేవకులు గా ఉపయోగించుకొని, మాకు జీవనోపాధి, ప్రభుత్వానికి మంచి పేరు, ప్రజలకు సేవాభావంతో పనిచేసే విధంగా ఉపయోగించుకుంటే మరింత మంచిగుంటుంది అని సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. రాబోయే మరికొన్ని రోజుల్లో యాక్షన్ కమిటీ ఒకటి ఏర్పాటు చేసుకొని, పేదలకు, రోగులకు, బస్తీ దావకానాలు, పట్నం దావకానాలు, పల్లె దావకానాలు, పీ హెచ్ సీ సెంటర్లు, సబ్ సెంటర్స్ ఏ విధంగా అక్కడ డాక్టర్స్ సిబ్బంది పని విధానాన్ని ఎలా పని చేస్తుందో, ప్రజలకు సహాయపడుతుందో ఒక నివేదిక కూడా తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడానికి యాక్షన్ కమిటీ సంఘ సేవకులుగా పనిచేస్తామని కొందరు ముందుకు వచ్చారని ఆయన అన్నారు.ఘన

వార్డు కార్యాలయంలో సొంత నిధులతో ఫ్యాన్లను ఏర్పాటు చేయించిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ వార్డు కార్యాలయంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఆర్ ఐ) ప్రక్రియను మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పరిశీలన కోసం వెళ్లిన తరుణంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారుల (బి ఎల్ ఓ) దుస్థితిని చూసి ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఫ్యాన్లు పనిచేయకపోవడం, ఉదయం నుండి సాయంత్రం వరకు విధులు నిర్వర్తించే బి ఎల్ ఓ లు కూర్చొని పని చేయడానికి సరిపడా కుర్చీలు, టేబుళ్లు, కనీసం త్రాగునీరు కూడా అందుబాటులో లేకపోవడాన్ని ఆయన

స్వయంగా గుర్తించి చలించిపోయారు. అధికారులు పడుతున్న ఇబ్బందులపై తక్షణమే స్పందించిన తూము శ్రావణ్ కుమార్ బి ఎల్ ఓ ల కొరకు కుర్చీలు, టేబుళ్లను తక్షణమే ఏర్పాటు చేయించారు. మంచి నీటి సదుపా యాన్ని కూడా ఏర్పాటు చేయించారు. అంతేకాకుండా, వెంటనే తన సొంత ఖర్చుతో కొత్త ఫ్యాన్లు కొనుగోలు చేసి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, ఒగ్గు లింగం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయి లక్ష్మీ లేఅవుట్ ప్రభుత్వ పార్క్ స్థలాన్ని రక్షించాలి

కబ్జా దారుల నుండి పార్కు స్థలాన్ని కాపాడాలి ఆకుల సతీష్ ముదిరాజ్

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 10

నిజాంపేట సర్కిల్ రాజు గృహకల్ప సమీపంలో ఉన్న 276 వ డివిజన్ ప్రగతి నగర్లోని సాయి లక్ష్మీ లేఅవుట్లో సర్వే నంబర్లు 181, 183, 186లో ఉన్న సుమారు 1,800--2,000 చదరపు గజాల పార్క్ స్థలాన్ని కబ్జాదారుల నుండి అధికారులు తక్షణమే రక్షించాలని పార్క్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.

పార్క్ స్థలంలో గత వారం రోజులుగా రెండు జేసీబీలతో మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు జరుగుతున్నాయని, వెంటనే వాటిని నిలిపివేసి స్థలాన్ని రెవెన్యూ అధికారులతో సర్వే చేయాలని కోరారు.సుమారుగా 15 సంవత్సరాల క్రితం ప్రగతి నగర్ గ్రామపంచాయతీ సమయంలో ప్రజల కోసం కేటాయించిన ఈ స్థలానికి ప్రగతి నగర్ గ్రామపంచాయతీ సుమారు రూ.10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మించిందని తెలిపారు. 2021లో కొంతమంది పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని తమ ఫిర్యాదుల ఆధారంగా అప్పటి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి గోపీ పార్క్ స్థలాన్ని రక్షించి, నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని హెచ్ఎండీఏకు లేఖ రాసినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ నిర్మాణ కార్యకలా పాలు కొనసాగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.ఈ మేరకు కాలనీ వాసులతో కలిసి స్థలాన్ని పరిశీలించి డిప్యూటీ కమిషనర్కు ఫిర్యాదు చేయడంతో పాటు హైడ్రా , బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.పార్క్ స్థలాన్ని అబ్జాదారుల నుండి

రక్షించి రాజీవ్ గాంధీ నగర్, సాయి లక్ష్మీ లేఅవుట్ తదితర పరిసర కాలనీల ప్రజల అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే చుట్టుపక్కల కాలనీల ప్రజలతో కలిసి పార్క్ స్థలం వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, బిక్షపతి, రవి నాయక్, ఎల్ల స్వామి,గోపాల్ నాయక్, హనుమయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ యుఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా రాకేష్ ముదిరాజ్ నియామకం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి) :

విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న రాకేష్ ముదిరాజ్ను ఎన్ఎస్ యుఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రాకేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వినోద్ కి, తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి కి, జాతీయ లీగల్ సెల్ కన్వీనర్ అక్బర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఎన్ ఎస్ యు ఐ ని మరింత బలోపేతం చేస్తానని రాకేష్ ముదిరాజ్ తెలిపారు.

జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

శుభాకాంక్షలు తెలిపిన పట్వారీ శశిధర్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ “జయ శంకర్ కాలనీ ఫేస్2” లోని “జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్” నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు, కాలనీవాసులు అందరూ కలిసి “ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ని కాలనీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కమిటీ సభ్యులంతా ఐకమత్యంగా ఉండాలని, ఎలాంటి అభిప్రాయ భేదాలకు లేకుండా కలిసి పనిచేయాలని, కాలనీలో ఎటువంటి సమస్యలు కలుగకుండా చూసుకోవాలని కోరారు. నూతన కమిటీకి తన సంపూర్ణ సహకారం, మద్దతు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, “నూతన కమిటీ సభ్యులు, కాలనీ ‘ప్రెసిడెంట్’ కోమిరెడ్డి రాంరెడ్డి, ‘జనరల్ సెక్రటరీ’ కొండా రమేష్, ‘వైస్ ప్రెసిడెంట్’ అంబోతు దేవా నాయక్, మహమ్మద్ గఫూర్, ‘క్యాషియర్’ ఈశ్వర్, ‘జనరల్ సెక్రటరీ’ జక్కుల సురేష్, వి. శివశంకర్, కే.నరేష్, కాలనీవాసులు, మహిళలు, యువత, టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

దొరల గడీలను గడగడలాడించిన వీరనారి చాకలి ఐలమ్మ!



శ్రీనివాస్నగర్లో ఘన నివాళులు.. బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం

రామచంద్రపురం, సెప్టెంబర్ 10: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం అన్నారు.చాకలి ఐలమ్మ 42వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం 268వ డివిజన్లోని శ్రీనివాస్నగర్ కాలనీలో బాలవిహార్ పార్క్ ఎదుట ఉన్న ఐలమ్మ విగ్రహానికి బలరాం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంగు నడుముకు చుట్టి.. కొడవలి చేతపట్టి.. దొరల గడీల అహంకారాన్ని బద్దలు కొట్టిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. “నా భూమి నాది.. నా చెమటతో పండించిన పంట నాది.. దొరలకు తలవంచేది లేదు” అంటూ సాగించిన ఆమె పోరాటం తెలంగాణ ప్రజల హక్కుల కోసం జరిగిన ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అణచివేతకు ఎదురు నిలిచిన ఐలమ్మ ధైర్యం, తెగువ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ రజక సంఘం నాయకులు చాకలి నరసింహ, ప్రభు, చాకలి లింగయ్య, శ్రీనివాస్, సాయి, అంజయ్య, బిక్షపతి కృష్ణ, సుధాకర్, కరిక కృష్ణ, తుకారం, అనిల్, సతీష్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

బి.ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాలలో ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ .

CGR ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నగారి జన్మదిన సందర్భంగా మంబాపూర్ గ్రామంలో స్కూల్ పిల్లలకి పండ్లు పంపిణీ చేయడం జరిగింది స్కూలు విద్యార్థులు గోవర్ధన్ రెడ్డి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది 1:01 pm

అనంతారంలో సిజిఆర్ జన్మదిన వేడుకలు 1:26 pm

చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గుమ్మడిదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 136 మంది విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ 1:34 pm

చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ది పలు పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ. గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్, చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి పండ్లు, దుస్తుల పంపిణీ. సి జి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో పండ్లు, క్రీడా దుస్తులు పంపిణీ . పలు గ్రామాల పాఠశాలలో క్రీడా దుస్తుల పంపిణీ చేసిన సీజీఆర్ ట్రస్ట్ నాయకులు. అనంతరం లో సిజేఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వారి జన్మదినం సందర్భంగా ముంబాపూర్ గ్రామంలో స్కూల్ పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. స్కూల్ విద్యార్థులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గుమ్మడిదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ,136 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.

గుమ్మడిదల మోసిన్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో పండ్ల పంపిణీ చేశారు.

మంబాపూర్ గ్రామంలో పండ్ల పంపిణీ ,విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. మంబాపూర్ గ్రామంలో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. కానుకుంట గ్రామ పాఠశాలల విద్యార్థులకు పండ్ల పంపిణీ, క్రీడా దుస్తుల పంపిణీ చేశారు. కానుకుంట జిల్లా పరిషత్ లో 140 విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులు 400 మందికి పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో 63 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. సి జి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిజిఆర్ ట్రస్ట్ నాయకులు, గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ , చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి , మరియు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సోదరుడు ,సిజిఆర్ ట్రస్ట్ నాయకులు, తదితరులు వివిధ పాఠశాలల్లో పండ్ల పంపిణీ చేస్తూ, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు , సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు (సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్)ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా భగవంతుడు దీవించాలని, ఆశీర్వదించాలని ,భగవంతుని కృప ఎల్లకాలం గోవర్ధన్ రెడ్డికి తోడై ఉండాలని కోరుకున్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కి రాబోవు రోజుల్లో ప్రజాసేవ చేయుటకై ఉన్నతమైన అవకాశాలు కల్పించాలని భగవంతుని వేడుకున్నారు. కుల ,మతాలకతీతంగా గుమ్మడిదలలో మరియు జిన్నారంలో వివిధ మందిరాలలో ప్రార్థన నిర్వహించి పూజలు చేయించారు. జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.వారికి భగవంతుడి ఆశీస్సులు, కృప, ఎల్లకాలం తోడైయుండి మునుముందు రాజకీయంగా మంచి అవకాశాలు భగవంతుడు కల్పించాలని దేవుని ప్రార్థించారు.

మేడిపల్లిలో తొలిసారిగా తెలంగాణ ఉత్సవ మేళా



ఈ నెల 3 సెప్టెంబర్ నుంచి ఘనంగా ప్రారంభం

దుబాయివాటర్ ఫాల్స్, జెయింట్ వీల్, అమ్యూజ్‌మెంట్ రైడ్స్ ప్రత్యేక ఆకర్షణలు

హైదరాబాద్ మేడిపల్లి ప్రాంతంలో తొలిసారిగా “తెలంగాణ ఉత్సవ మేళా” నిర్వహించనున్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి చాంగిచర్ల ఎక్స్ రోడ్స్ (పి.నెం.119), మెదిపల్లిలో మేళా ప్రారంభం కానుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా ఆనందించే విధంగా ఈ ఉత్సవ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మేళాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న దుబాయ్ వాటర్ ఫాల్స్, అతి పెద్ద జెయింట్ వీల్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. అదేవిధంగా చిన్నారుల కోసం వివిధ రకాల అమ్యూజ్‌మెంట్ రైడ్స్, కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక వినోద కార్యక్రమాలు, ఫుడ్ కోర్ట్, షాపింగ్ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. వారాంతాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

అన్ని వయసుల వారికి వినోదం, కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన సమయం, రుచికరమైన ఆహారం, షాపింగ్‌తో తెలంగాణ ఉత్సవ మేళా సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని అందించనుంది. ఈ మేళాను నగరవాసులు, మెదిపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

దుబాయ్ వాటర్ ఫాల్స్ అతి పెద్ద చార్మినార్ ఎంట్రన్స్ గేట్ అన్ని రకాల అమ్యూజ్‌మెంట్ రైడ్స్ జెయింట్ వీల్ బ్రేక్ డాన్స్ డ్రాగన్ ట్రైన్ కొలంబస్ టోరా టోరా బౌన్సర్ వాటర్ బోటింగ్ బాల్ జంపింగ్ మినీ ట్రైన్ కిడ్స్ కార్స్

పిల్లలు, పెద్దలు అందరికీ అద్భుతమైన వినోదం!
కుటుంబ సమేతంగా వచ్చి ఆనందించండి!

సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల లో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గం, గుమ్మడిదల సెప్టెంబర్ 10.

ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిసిఆర్ టెస్ట్ చైర్మన్ చిమ్మల గోపాల్ రెడ్డి వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ పాఠశాలలో పండ్ల పంపిణీ నిర్వహించారు, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. క్రేజీ ఆర్ ట్రస్టు నాయకులు, గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్మల సంధ్యా గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్నేహితులు, బంధువులు, తదితరులు పాల్గొని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ఆస్పత్రిలో పండ్ల పంపిణీ నిర్వహించారు, వివిధ పాఠశాలలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు

పార్టీ పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ యువజన నాయకులు పి.ఆర్.నాయుడు

న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు
అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పి ఆర్ నాయుడు పై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం
బాలాజీ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ గౌడ్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ నాయకుడు తనకు పార్టీలోని పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయని నమ్మిస్తూ, అమాయక ప్రజలను ఉద్యోగాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేరిట, స్థలాల వివాదాలు పరిష్కరిస్తానని మోసం చేస్తూ లక్షల రూపాయలను వసూలు చేస్తున్నాడని కెపిహెచ్ బి కాలనీలో పలువురు బాధితులు రోడ్డుకు ఎక్కిన విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా కేపీహెచ్ బి కాలనీలో బాధితుడు దాసరి దుర్గారావు మాట్లాడుతూ ఫైనాన్స్ కంపెనీ వ్యక్తి వద్ద తనకు రావలసిన 34 లక్షలు ఇప్పిస్తానని కెపిహెచ్ బి కాలనికి చెందిన ముత్తిరెడ్డి ఫణింద్ర (పి.ఆర్.నాయుడు) తనను నమ్మించి, ఫైనాన్స్ కంపెనీ వ్యక్తి తనకు ఇస్తానన్న స్థలాన్ని అక్రమంగా అతని పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడన్నారు. నాకు చెందాల్సిన స్థలం రిజిస్ట్రేషన్ చేయించుకున్నావని, తన రావలసిన డబ్బులు ఇవ్వమని అడిగితే బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మరో బాధితుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నగర శివారులో తాను కొనుగోలు చేసిన స్థలం కబ్జాకు గురి కావడంతో సమస్యను పరిష్కరిస్తానని ముత్తిరెడ్డి ఫణింద్ర (పి.ఆర్.నాయుడు) అనే వ్యక్తి తన వద్ద రూ. 2 లక్షల రూపాయలను తీసుకున్నాడని ఆరోపించారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో డబ్బులు అడిగితే ఏం చేసుకుంటావో... చేసుకో అని బెదిరిస్తున్నాడన్నారు. ముత్తిరెడ్డి ఫణింద్ర అతని డ్రైవర్ రాము పేరుతో రూ. 90 వేలు విలువ చేసే ఐ ఫోన్ కొనుగోలు చేసి ఇఎంఐలు కట్టకుండా రామును ఇబ్బంది పెడుతున్నాడని తెలిపారు. బ్యాంక్ అధికారులు డ్రైవర్ రామును ఇఎంఐలు కట్టాలని ఇబ్బంది పెడుతున్నారన్నారు. మరో బాధితుడు మాట్లాడుతూ తనకు టీ పాయింట్ ఇప్పిస్తానని చెప్పి 35 వేల రూపాయలను తీసుకున్నాడని ఆరోపించారు. అనంతరం బాలాజీ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ పార్టీ పేరును అడ్డం పెట్టుకొని అమాయక ప్రజలను నమ్మిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పి ఆర్ నాయుడు పై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. పి ఆర్ నాయుడు వల్ల మోసపోయిన బాధితులు చాలా మంది ఉన్నారని, ఈ విషయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

వాస్తు - జ్యోతిష్య రంగాలలో కొల్లు వెంకటేష్ గారికి విశిష్ట గుర్తింపు

తెలుగు జ్యోతి 10 నెల్లూరు

ఆంధ్ర ప్రదేశ్:కట్టడాల అభియంతగా సాంకేతిక నైపుణ్యం.. వాస్తు నిపుణుడిగా విశిష్ట సేవలు - నివాస, పారిశ్రామిక వాస్తు, జ్యోతిష రంగాలలో దారి చూపుతున్న మార్గదర్శి

నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ : వాస్తు శాస్త్రం, జ్యోతిష్య శాస్త్ర రంగాలలో తనదైన పద్ధతిలో సేవలు అందిస్తూ అభియంత కొల్లు వెంకటేష్ గారు విశిష్ట గుర్తింపు పొందుతున్నారు. కట్టడాల రంగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వాస్తు శాస్త్రంపై లోతైన అవగాహన కలిగి ఉండటం ఆయన ప్రత్యేకత. నిర్మాణ ప్రకౌశల శాస్త్రంలో స్నాతకోత్తర పట్టభద్రులు, గుర్తింపు పొందిన అభియంతల సంఘ సభ్యులు, వాస్తు నిపుణులుగా తమ వృత్తి అనుభవాన్ని వినియోగిస్తూ నివాస, వాణిజ్య, పారిశ్రామిక కట్టడాలకు వాస్తు సంబంధమైన తగు సూచనలు అందిస్తున్నారు. కొల్లు వెంకటేష్ గారు వి.వి. కింగ్ జ్యోతిష వాస్తు నిపుణులుగా, అలాగే తేజో శక్తుల నిపుణులు, నివాస వాస్తు నిపుణులు, పారిశ్రామిక వాస్తు, జ్యోతిష ఫలితాల నిపుణులుగా సేవలు అందిస్తున్నారు. వాస్తు, జ్యోతిష్య రంగాలను కేవలం సంప్రదాయ పరిజ్ఞానంగా మాత్రమే కాకుండా, ప్రజల అవసరాలకు తగినట్లుగా అర్థం చేసుకుని దారి చూపడమే తన లక్ష్యమని ఆయన తెలియజేస్తున్నారు.

స్థల ఎంపిక నుండి కట్టడం ప్రణాళిక వరకు

ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి స్థల ఎంపిక ఎంతో ముఖ్యమైనది. స్థలం ఆకారం, దిక్కులు, దారి ఉన్న తీరు, చుట్టుపక్కల పరిస్థితులు, కట్టడం ప్రణాళిక వంటి అంశాలను పరిశీలించి వాస్తుపరంగా తగిన సూచనలు అందించడం ద్వారా కట్టడం మొదలు పెట్టకముందే సరైన ప్రణాళిక వేసుకునే వీలు కలుగుతుందని కొల్లు వెంకటేష్ గారు వివరిస్తున్నారు.

నివాస వాస్తులో ఇంటి ప్రధాన ద్వారం, పడక గదులు, వంటగది, పూజగది, మెట్లు, నీటి వనరులు, బండి నిలుపు స్థలం మొదలైన అంశాల అమరికపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే కట్టిన ఇళ్లలో మార్పులు చేయవలసి వచ్చినప్పుడు వీలైనంత వరకు ఆచరణలో పెట్టగలిగే సూచనలు ఇవ్వడంపైనా దృష్టి పెడుతున్నట్లు తెలిపారు.

పారిశ్రామిక, వాణిజ్య వాస్తులో ప్రత్యేక సేవలు

కర్మాగారాలు, కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, వ్యాపార ప్రాంగణాలకు కూడా వాస్తు మార్గదర్శకత్వం అవసరమవుతున్న నేపథ్యంలో పారిశ్రామిక వాస్తుపై కొల్లు వెంకటేష్ గారు ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నారు. కర్మాగారంలో ప్రవేశ దారి, యంత్రాల అమరిక, కార్యాలయ విభాగాలు, నిల్వ స్థలం, సిబ్బంది వాడుకునే ప్రదేశాలు మొదలైన అంశాలను పరిగణనలోకి తీసుకుని కట్టడానికి అనుగుణంగా సూచనలు అందించడం ఆయన సేవలలో భాగంగా ఉంది.కట్టడాల రంగంపై ఉన్న సాంకేతిక పరిజ్ఞానం కారణంగా వాస్తు సూచనలతో పాటు కట్టడానికి సంబంధించిన మౌలిక అంశాలను కూడా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని ఆయనను ఎరిగినవారు చెబుతున్నారు. వాస్తు సలహాలు ఇస్తున్నప్పుడు కట్టడం పటిష్టత, ఆచరణ అవసరాలు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం అవసరమని ఆయన అభిప్రాయపడుతున్నారు.

జ్యోతిష రంగంలోనూ దారి చూపుతున్నారు

వాస్తుతో పాటు జ్యోతిష శాస్త్రంలోనూ కొల్లు వెంకటేష్ గారు సేవలు అందిస్తున్నారు. పుట్టిన వివరాల ఆధారంగా జాతక పరిశీలన, గ్రహస్థితులు, దశ - అంతర్దశలు, అనుకూల సమయాలు మొదలైన అంశాలను పరిశీలించి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలలో దారి చూపుతున్నట్లు తెలిపారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబ జీవితం, ఆర్థిక నిర్ణయాలు, పెండ్లి సంబంధ విషయాలు వంటి అంశాలలో జ్యోతిషపరంగా సలహాలు కోరేవారికి వారి పరిస్థితులను బట్టి మార్గదర్శనం చేయడమే తన విధానమని ఆయన చెబుతున్నారు. భవిష్యత్తుపై భయాన్ని కలిగించడం కాకుండా, జ్యోతిష్యాన్ని ఒక దారి చూపే సాధనంగా అర్థం చేసుకోవాలన్నది ఆయన ఉద్దేశమని పేర్కొన్నారు.

శుభ ముహూర్తాల ఎంపికలోనూ సూచనలు

గృహ నిర్మాణ ప్రారంభం, గృహప్రవేశం, వ్యాపార ప్రారంభం, కార్యాలయ ప్రారంభం, ఇతర ముఖ్య కార్యక్రమాలకు అనుకూలమైన సమయాల ఎంపిక లోనూ జ్యోతిషపరంగా మార్గదర్శనం అందిస్తున్నారు. కార్యక్రమ స్వభావం, వ్యక్తిగత జాతక వివరాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ముహూర్తాలను పరిశీలించడం ద్వారా సంప్రదాయ పద్ధతిలో సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానం - వాస్తు సమన్వయం

అభియంత కొల్లు వెంకటేష్ గారికి ఉన్న నిర్మాణ ప్రకౌశల శాస్త్రంలో స్నాతకోత్తర విద్యార్హత, గుర్తింపు పొందిన అభియంతగా ఉన్న అనుభవం, వాస్తు రంగంపై ఉన్న పరిజ్ఞానం కలగలిపి ఆయన సేవలకు ప్రత్యేకతను తీసుకువస్తున్నాయి. కట్టడాల రంగానికి సంబంధించిన సాంకేతిక అంశాలను అర్థం చేసుకుంటూనే, వాస్తుపరమైన సూచనలను అందించడం ద్వారా ప్రజలకు సమగ్ర మార్గదర్శనం అందించాలనే ప్రయత్నం చేస్తున్నారు. సుమన్ కళల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు లభించిన బిరుదు / సత్కారం కూడా ఆయన వాస్తు-జ్యోతిష రంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా పెద్దల సమక్షంలో ఆయనను అభినందించారు.వాస్తు, జ్యోతిష రంగాలలో ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తూ, నేటి కట్టడాల అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరించాలనే లక్ష్యంతో కొల్లు వెంకటేష్ గారు ముందుకు సాగుతున్నారు. నెల్లూరు కేంద్రంగా మొదలైన ఆయన సేవలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ కావాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.
లి కొల్లు వెంకటేష్లి

వి.వి. కింగ్ జ్యోతిష వాస్తు నిపుణులు

నిర్మాణ ప్రకౌశల శాస్త్ర స్నాతకోత్తర పట్టభద్రులు । గుర్తింపు పొందిన అభియంతల సంఘ సభ్యులు । వాస్తు నిపుణులు నివాస వాస్తు । పారిశ్రామిక వాస్తు । జ్యోతిష ఫలితాలు । తేజో శక్తులు ప్రతి నెల 5వ మరియు 6వ తేదీలలో మా ఆఫీసులో ఉచిత వాస్తు కన్సల్టేషన్ ఉంటుంది. నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 7989615204

బిసామాజిక సేవకు గుర్తింపు..

నరహరి సుధాకర్ రెడ్డికి ఘన సన్మానం

బివిద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర
బియువతను సామాజిక సేవ వైపు నడిపించడంలో విశేష కృషి

హైదరాబాద్ సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న నరహరి సుధాకర్ రెడ్డిని హనుమకొండలోని బిర్లా ఓపెన్ మైండ్స్ సమావేశపు హాలులో ఘనంగా సన్మానించారు. సమాజ అభివృద్ధి, యువజన సంక్షేమం, ప్రజాసేవాకార్యక్రమాల్లో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ సన్మానం నిర్వహించారు. ఎన్. సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచే సామాజిక సేవ, యువజన సంక్షేమం, సమాజ అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న సమయంలోనే జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషించారు.రక్తదాన శిబిరాలు, పారిశుధ్య కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన చురుకైన భాగస్వామ్యం ఉంది. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అవసరమైన వారికి తనవంతు సహాయం అందించడం ద్వారా సేవా భావాన్ని చాటుకున్నారు.యువతలో సేవా స్ఫూర్తికి కృషినెహ్రూ యువకేంద్రం,వరంగల్ఆ ధ్వర్యంలో నిర్వహించిన వివిధ యువజన కార్యక్రమాల్లోనూ సుధాకర్ రెడ్డి చురుకుగా పాల్గొన్నారు. యువతను సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడంతో పాటు వారిలో నాయకత్వ లక్షణాలు, సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.యువత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని భావిస్తూ, వారిని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. యువతలోనిప్రతిభనుసమాజసంక్షేమానికివినియోగించేలా ప్రోత్సహించడం ఆయన సేవా ప్రస్థానంలో ముఖ్యమైన అంశంగా నిలిచింది.శాంతి సర్వీస్ సొసైటీ ద్వారా సేవలుసమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో సుధాకర్ రెడ్డి శాంతి సర్వీస్ సొసైటీని స్థాపించి, దాని ద్వారా అనేక సంక్షేమ, సేవా, కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడం, ప్రజల్లోసామాజికచైతన్యంతీసుకురావడం, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం వంటి కార్యక్రమాలకు ఆయన ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.సుధాకర్ రెడ్డి సేవలు ఒక సంస్థకు లేదా ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండాసమాజఅభివృద్ధి,యువజనసంక్షేమం,ప్రజాసేవ అనే విస్తృత దృక్పథంతో కొనసాగుతున్నాయని పలువురు పేర్కొన్నారు.పలు అవార్డులు, సన్మానాలు సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా వివిధ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవా సంస్థల నుంచి పలు అవార్డులు, ప్రశంసా పత్రాలు, సన్మానాలు అందుకున్నారు. సేవను కేవలం కార్యక్రమంగా కాకుండా జీవితంలో ఒక బాధ్యతగా భావిస్తూ నిరంతరంప్రజలకుఅందుబాటులో ఉంటూసేవలందిస్తున్నారనిపలువురుఅభినందించారు. హనుమకొండ బిర్లా ఓపెన్ మైండ్స్ సమావేశపు హాలులో జరిగిన సన్మాన కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి సేవా ప్రస్థానాన్ని పలువురు కొనియాడారు. సమాజం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న సేవా కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది యువత సేవా రంగంలోకి వచ్చే అవకాశం ఉంటుందని వారు అన్నారు.సామాజిక సేవను తన జీవిత ధ్యేయంగా కొనసాగిస్తున్న నరహరి సుధాకర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని కార్యక్రమానికి హాజరైన వారు ఆకాంక్షించారు.

బిజాతీయ యువజన అవార్డు గ్రహీతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నరహరి సుధాకర్ రెడ్డి

బిప్రధాన కార్యదర్శిగా డా. నారా నాగేశ్వరరావు..
ఉపాధ్యక్షులుగా డా. సుధారాణి సహా ముగ్గురు
బియువత కోసం సమగ్ర యువజన విధానం
ప్రకటించాలి: నరహరి సుధాకర్ రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర జాతీయ యువజన అవార్డు గ్రహీతల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హనుమకొండలోని బిర్లా ఓపెన్ మైండ్స్ సమావేశపు హాల్లో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన నరహరి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్కు చెందిన డా. నారా నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సామాజిక సేవా రంగాల్లో విశేష కృషి చేసిన యువతను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి ఏటాజాతీయయువజనపురస్కారాలను అందజేస్తోంది. 1985 నుంచి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం నుంచి 34 మంది యువత ఈ ప్రతిష్టాత్మక జాతీయ యువజన పురస్కారాన్ని అందుకున్నారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతల అసోసియేషన్కు ప్రతి సంవత్సరం సీనియారిటీ ప్రాతిపదికన అధ్యక్షుడు, కార్యదర్శినిఎంపిక చేసుకునేసంప్రదాయంకొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈసారి హనుమకొండలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఏకగ్రీవంగా నరహరి సుధాకర్ రెడ్డి ఎన్నికఎన్నికల కార్యక్రమానికి జాతీయ యువజన అవార్డు గ్రహీతల సీనియర్ సభ్యుడు మండల పరశురాములు ప్రిసైడింగ్ ఆఫీసర్గా వ్యవహరించారు. రాష్ట్రంలోని జాతీయ యువజన అవార్డు గ్రహీతలందరూ కలిసి నరహరి సుధాకర్ రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ఈ పదవిలో ఒక సంవత్సరం పాటు కొనసాగనున్నారు. నరహరి సుధాకర్ రెడ్డి గతంలో నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసుల శాఖల ద్వారా యువత సంక్షేమం కోసం కృషి చేశారు. శాంతి సర్వీస్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, నాబార్డ్ సహకారంతో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రస్తుతం లయన్స్ క్లబ్ 320ఖీ డిస్ట్రిక్ట్ గవర్నర్గా సేవలందిస్తున్నారు. యువజన సంక్షేమం, సామాజిక సేవ, రైతుల అభ్యున్నతి వంటి విభిన్న రంగాల్లో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన అవార్డు గ్రహీతలు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంసంఘం నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్కు చెందిన డా. నారా నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కరీంనగర్ జిల్లాకు చెందిన రెండ్ల కలింగ శేఖర్, హైదరాబాద్కు చెందిన డా. కండే రావు సుధారాణి, ఖమ్మం జిల్లాకు చెందిన బండారు లక్ష్మణ్ ఎంపికయ్యారు.సహాయ కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన ఏ. కిరణ్ కుమార్, కోశాధికారిగా వరంగల్ జిల్లాకు చెందిన డా. ఆకులపల్లి మధు, మీడియా ఇన్ఛార్జిగా కరీంనగర్ జిల్లాకు చెందిన అల్వాల విష్ణు ఎంపికయ్యారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సిద్దిపేట జిల్లాకు చెందిన డా. దేశ బోయిన నరసింహులు, మంచిర్యాల జిల్లాకు చెందిన తగరపు సత్యం, నల్గొండ జిల్లాకు చెందిన గంజి రాజేందర్ ఎన్నికయ్యారు.సమగ్ర యువజన విధానం ప్రకటించాలి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని (యూత్ పాలసీ) ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలయువతను అభివృద్ధికార్యక్రమాల్లోభాగస్వామ్యం చేసేలా యువజన విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.యువతలో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి వారికి స్వయం ఉపాధి, విద్య, క్రీడలు, సామాజిక సేవ తదితర రంగాల్లో మెరుగైన అవకాశాలు కల్పించాలని సూచించారు. యువతను దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు.జాతీయ యువజన అవార్డు గ్రహీతల సంఘం ఇకపై తెలంగాణలో యువత సంక్షేమం, యువత సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుకైన పాత్ర పోషిస్తుందని నరహరి సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలను యువతకు చేరువ చేయడంతో పాటు, యువతలో నాయకత్వ లక్షణాలు, సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం
సమావేశం సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు నరహరి సుధాకర్ రెడ్డి జాతీయ యువజన అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా యువత సంక్షేమం, సమాజ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మేరా యువ భారత్ డిపార్ట్మెంట్ జిల్లా సమన్వయకర్త భూక్య సంజీవ్ నాయక్తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలువురు జాతీయ యువజన అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. యువత అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో యువత భాగస్వామ్యం, యువతకు ఉపాధి అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. నూతన కమిటీఆధ్వర్యంలోతెలంగాణలోని జాతీయ యువజన అవార్డు గ్రహీతలను మరింత సమన్వయం చేస్తూ యువతకు దిశానిర్దేశం చేసే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

జనరల్ న్యూస్

చర్ల గోపులారం లో పోలింగ్ బూత్ ను పరిశీలించిన కొండాపూర్ తహసిల్దార్ అశోక్.

చర్ల గోపులారంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మార్వో కొండాపూర్ బి అశోక్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం పోలింగ్ బూత్ ను గురువారం తాసిల్దార్ అశోక్ సందర్శించారు. ఎస్ ఐ ఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ సంబంధిత ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని లేనిపక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉంటుందని తహసిల్దార్ ఎమ్మార్వో బి అశోక్ తెలియజేశారు. మండల రెవెన్యూ అధికారులు, బి ఎల్ వో లు, బిఎల్ఎ లు, అందుబాటులో ఉండి సహకరిస్తారన్నారు. మండల రెవెన్యూ అధికారులు సీనియర్ అసిస్టెంట్ అంజయ్య, జిపిఓ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్,అంగన్వాడి ఉపాధ్యాయురాలు బి ఎల్ ఓ పట్నం అనసూయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి ప్రేమానందం ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీస్ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్ పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి నా తాసిల్దార్ అశోక్, విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో స్థిరపడాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన వాటినే శ్రద్ధగా విని బాగా చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మ్, ఉపాధ్యాయులు, పట్నం అనసూయ అంగన్వాడి ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. చర్ల గోపులారం గ్రామ సర్పంచ్, జి మహేశ్వరి సతీష్, జి పున్నెమ్మ రాములు యాదవ్ ఉప సర్పంచ్, పట్నం రత్నయ్య మాజీ సర్పంచ్ ,నాయకులు జి సతీష్ , ,రాములు యాదవ్ , పంచాయతీ సభ్యులు, డి,సుజాత విద్యానందం, ఎం వీరమని కృష్ణయ్య, జి నవీన్, అంతయ పల్లి రవి, జి చందు, మరియు గ్రామస్తులు, పి బాలరాజు గౌడ్, ఏ బుచ్చయ్య, ఏ శ్రీకాంత్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

నిందితుడి వద్ద నుండి పల్సర్, స్లెండర్, యాక్టివా ద్విచక్రవాహనాలు స్వాధీనం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి) :



జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో స్థానికంగా నివసించే ముక్కిడి బాలకృష్ణ అనే వ్యక్తి తరచుగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు జగద్గిరిగుట్ట పోలీసులు గుర్తించారు. ఇటీవల నమోదైన 3 ద్విచక్ర వాహనాల చోరీ కేసులకు సంబంధించి నిందితుడు ముక్కిడి బాలకృష్ణను గురువారం జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా మూడు ద్విచక్ర వాహనాలను దొంగిలించిన విషయం ఒప్పుకున్నాడు. అనంతరం పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుండి ఒక పల్సర్, ఒక స్లెండర్, ఒక యాక్టివా మొత్తం 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులను ఛేదించిన జగద్గిరిగుట్ట క్రైమ్ టీమ్‌ను డీసీపీ కుత్బుల్లాపూర్, ఏసీపీ అభినందించారు.

చౌలపల్లిలో ఘనంగా బోనాల వేడుకలు

బోనాల వేడుకల్లో పాల్గొన్న చేగూర్ బిఆర్ఎస్ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 10తెలుగు జ్యోతి

కేశంపేట్ మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చేగూర్ టీఆర్ఎస్ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లేకపోతుల మహేష్ గౌడ్, గడిగే శ్రీకాంత్ గౌడ్, గడియ సాయి గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం.

మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో (ఎం ఈ ఎఫ్) మాజీ అధ్యక్షులు రామచందర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 9 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఎం ఈ ఎఫ్ తాజా మాజీ అధ్యక్షులు రామచందర్ అధ్యక్షతన జెడ్ పి హెచ్ ఎస్ పోతేడపల్లిలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటీవల సెప్టెంబర్ ఐదు నాడు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డు పొందిన కృష్ణయ్య, పీజీహెచ్ఎం పెద్దాపూర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ప్రకాష్, ఎస్ఏ హిందీ జెడ్పిహెచ్ఎస్ ఘనాపూర్, మరియు కొత్తపల్లి యాదగిరి ఎస్ ఏ సోషల్, జడ్.పి.హెచ్.ఎస్ గంగారం మండలం, వారిని శాలువా, మెమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చేపట్టి యాదగిరి వచ్చినారు. వారు మాట్లాడుతూ ఇటీవల అంబేద్కర్ మీద కల్పిత నాయకుడు అని కల్పిత పుస్తకం రాస్తున్న హమారా ప్రసాద్ ను తీవ్రంగా హెచ్చరించారు. తక్షణమే అంబేద్కర్ విగ్రహం దగ్గర క్షమాపణ కోరాలన్నారు. ఒకపక్క ప్రపంచం అంబేద్కర్ను కొనియాడుతుంది, భారత రాజ్యాంగంలో రాసి అమర ప్రసాద్ లాంటి కోట్ల మందికి హక్కులు ప్రసాదించిన అంబేద్కర్ మీద విషం చింబడం మానుకోవాలని ఇతూ పలికారు. అలాగే రాజ్యాధికారం దిశగా భవిష్యత్తులో సమాజాన్ని కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు. తాగాల పునాదుల మీదనే అధికారం వస్తుందని అన్నారు. వర్గీకరణ పొలాలను అనుభవించే దశలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, ఎం ఈ ఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి స్వామినాథన్, పి జి హెచ్ ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంజీవరావు, అవార్డు గ్రహీతలు పీజీహెచ్ఎం కృష్ణయ్య, ప్రకాష్, యాదగిరి, రిటైర్డ్ పిజిహెచ్ఎం అమృత్, రాష్ట్ర నాయకులు ఉప్పరిపల్లి నాగభూషణం, డాక్టర్ ఆనంద్, ప్రముఖ వైద్యుడు, మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ ఉపాధ్యాయులు, కృష్ణయ్య, శాంతి కుమార్, డి శ్రీనివాస్ ,శ్యామ్, జైపాల్, విజయనంద్ ,టేక్మాల్ దుర్గయ్య ,గోపాల్ ,మనోహర్ ,రాజు ,సాయిలు ,జైపాల్ ప్రముఖ కవి డప్పుల రమేష్ న్యాయవాది మాతంగి చిరంజీవి, ప్రసాద్ , మారుతి వెంకయ్య ,దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వాకిటి శ్రీహరి,ని కలిసిన నందిగామ ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్

మక్తల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రారంభ వేడుకలు

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి):

నందిగామ మండలం చేగూర్ గ్రామ ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన మక్తల్‌లో జరిగిన చాకలి ఐలమ్మ విగ్రహ ప్రారంభ కార్యక్రమంలో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా శివశంకర్ మంత్రి శ్రీహరికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. చేగూర్ గ్రామంతో పాటు నందిగామ మండల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక వసతులపై చర్చించారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ధైర్యం నేటి తరానికి ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో చేగూర్ సింగిల్విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్, మాజీ సర్పంచ్ ఆంబటి ప్రభాకర్, కావలి కృష్ణ, లింగారెడ్డి గూడ ఉపసర్పంచ్ అశోక్, తీగాపూర్ ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు గొర్లపల్లి స్వప్న విజయ్, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగామలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి చిత్రపటానికి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ

షాద్‌నగర్, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి):

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శమని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు. గురువారం నందిగామ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్ము కృష్ణ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా పోరాడారని కొనియాడారు. మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ ఐలమ్మ ఆశయాలను ప్రజలు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాకలి నరసింహులు మాట్లాడుతూ పేద ప్రజల హక్కులు, భూమి కోసం ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుందారపు వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, చించేటి కృష్ణ, రామచందర్, సింగిల్ విండో డైరెక్టర్ అంజయ్య, రజక సంఘం నాయకులు యాదగిరి, బంటు, చింతలపల్లి యాదయ్య, విశ్వనాథం, శివాజీ, చందు, రవి, స్వామి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీఓ 641 రద్దు చేయాలి

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా డంపింగ్ యార్డు ఏర్పాటు సరికాదు: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి):

సిద్దాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.డంపింగ్ యార్డు వల్ల సమీప గ్రామాల్లో దుర్వాసన, వాయు కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం తెలంగాణ సమాఖ్య, ఎస్‌డీపీపీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని అంజయ్య యాదవ్ తెలిపారు. ప్రజల డిమాండ్ పరిష్కారం అయ్యే వరకు వారి తరఫున పోరాడుతానని పేర్కొన్నారు.

18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం

సోషల్ మీడియా, ఇతర డిజిటల్ వేదికలను వినియోగించే పిల్లల భద్రతకు మరింత పటిష్ఠమైన రక్షణ వ్యవస్థ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. 18 ఏళ్లలోపు పిల్లలతో డిజిటల్ ప్లాట్?ఫామ్?లు నేరుగా ఒప్పందాలు చేసుకోకుండా తగిన నియంత్రణలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణకు అంగీకరించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం, కేంద్రం, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది. భారత్‌లో కొన్ని రక్షణ చర్యలు అవసరమని విచారణ సందర్భంగా ధర్మాసనం మౌఖికంగా వ్యాఖ్యానించింది. 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు ఈ పిటిషన్?ను దాఖలు చేసింది. సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది హెచ్?ఎస్? ఫూల్కా వాదనలు వినిపించారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

చిరుమర్రి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ మాసం' ప్రారంభం...

పిల్లల శారీరక ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణపై తల్లులకు విస్తృత అవగాహన...

ముదిగొండ సెప్టెంబర్ 10 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్:

మండలం చిరుమర్రి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ మాసం' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు. సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 9 వరకు నెల రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ పోషకాహార వారోత్సవాల సందర్భంగా తల్లులకు, గ్రామ ప్రజలకు పిల్లల ఆరోగ్యంపై కీలక అవగాహన కల్పించారు.ఆహారంలో పోషకాల లోపం వల్ల పిల్లల్లో బరువు తగ్గడం, శారీరక ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు ఎలా వస్తాయో సమగ్రంగా వివరించారు.పిల్లలకు రోజువారీగా అందించాల్సిన సమతుల్య ఆహారం, బరువు పెరగడానికి తీసుకోవాల్సిన పోషకాలు నిండిన పదార్థాల వివరాలను తల్లులకు తెలియజేశారు.పోషకాహార లోపంతో పిల్లలు తరచూ వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి తల్లులు వహించాల్సిన పరిశుభ్రత, తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను స్పష్టంగా వివరించారు.తాళ్లూరు పృథ్వి కుమారుడి పుట్టినరోజు పురస్కరించుకుని కేంద్రంలోని చిన్నారులకు డ్రాయింగ్ కిట్లు మరియు పప్పు కుక్కర్‌ను బహుమతిగా అందజేశారు. ఈ విశేష కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామినేని రాంబాబు, అంగన్వాడీ టీచర్లు ఇనుప ఎలిశమ్మ, సంపటి సుజాత, ఆశా వర్కర్ ఇనుప కళ్యాణి, అంగన్వాడీ ఆయా ఇనుప లక్ష్మితో పాటు పలువురు తల్లులు, పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజల కష్టాల్లో అండగా నిలిచే మహా నాయకుడు గోవర్ధన్ రెడ్డి.

ప్రజా నాయకుడు.. జనహృదయనేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.
సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ.

సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల న్యూస్. చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి పదవి ఉన్నా లేకపోయినా నిత్యం జనం మధ్యనే ఉంటూ, నిరుపేదల కష్టాల్లో అండగా నిలిచే నాయకుడే నిజమైన ప్రజా ప్రతినిధి నాయకుడు, ఆ మాటను ప్రతిక్షణం నిరూపిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న జన హృదయ నేత, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, (సీ జీ ఆర్ ట్రస్టు చైర్మన్) చిమ్ముల గోవర్ధన్ రెడ్డి. తన జన్మదిన వేడుకలను పేద విద్యార్థుల కళ్ళల్లో ఆనందం నింపే సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను పదం పెట్టాలని సంకల్పంతో (సిజిఆర్ ట్రస్ట్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గుమ్మడిదలలో 136 మంది, అనంతారంలో 63 మంది, కానుకుంట లో 140 మంది చొప్పున, మొత్తం 339 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను అందజేశారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నదే(సి జి ఆర్) ఆశయమని నాయకులు తెలిపారు.

ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ అవసరమైన సమయంలో ఆ పన్నులకు సహాయం అందించే నాయకుడిగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆలయ నిర్మాణం నుంచి ఉచిత తాగునీటి సరఫరా వరకు, పేద విద్యార్థుల చదువుల నుంచి, అత్యవసర సహాయం వరకు ఏ కష్టం వచ్చినా, నేనున్నా అంటూ భరోసా కల్పిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గుమ్మడిదలా ప్రజలు, ప్రజా ప్రతినిధులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ములసంద గోవర్ధన్ రెడ్డి, సిజిఆర్ ట్రస్టు వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ, సర్పంచ్ కొమ్ము శ్రీను తో పాటు నాయకులు, చిమ్ముల దేవేందర్ రెడ్డి, యాదిరెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, సదానంద రెడ్డి ,సూర్యనారాయణ, గోపాల్, భాస్కర్ ,విజయ్ పాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, మోసిన్, కాంతారావు, రాజు, పోచయ్య ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాల వేళ కాంగ్రెస్ అరాచకపర్వం

మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్
బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

షాద్‌నగర్, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి):

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో చలో అసెంబ్లీ, రైతు దీక్షలు, నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేస్తున్నారని మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ఆరోపించారు. చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో తాజా మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకుడు శివచారిని గురువారం ఉదయం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నిరసనలను అడ్డుకుంటోందని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను నొక్కడం సరికాదని, ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి: సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు...

సెప్టెంబర్ 11న చిరునోముల లో జక్కుల రామారావు చేతుల మీదుగా వారోత్సవాలు ప్రారంభం!...

బోనకల్ సెప్టెంబర్ 10 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నైతిక స్ఫూర్తిని, వీరుల త్యాగాల చరిత్రను నేటి తరానికి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని సీపీఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు.?గురువారం మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో వారోత్సవాల నిర్వహణపై సీపీఐ నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆనందరావు మాట్లాడుతూ ఈ నెల 11న చిరునోముల గ్రామంలో తామ్రపత్ర గ్రహీత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావెళ్ల జానకిరామయ్య స్థూపం వద్ద తెలంగాణ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల రామారావు పూలమాలలు వేసి ఈ వారోత్సవాలను అధికారికంగా ప్రారంభించనున్నారు.నాడు భూస్వామ్య, వెట్టిచాకిరీ, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా సాగిన వీరోచిత పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకునేలా వారోత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా పలు రకాల చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, సాయుధ పోరాట యోధుల పోరాట పటిమను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వారోత్సవాల్లో భాగమయ్యే అన్ని కార్యక్రమాల్లో సీపీఐ గ్రామ శాఖల కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.?ఈ సన్నాహక సమావేశంలో సీపీఐ మండల నాయకులు ఆకెన పవన్, అఖిల భారత కిసాన్ సభ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెస్ అవినీతి పాలనపై పోరుబాట: కలెక్టరేట్ ముట్టడించిన బీజేపీ భారీ మహాధర్నా!

ఖమ్మం సెప్టెంబర్ 10 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్:

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ నారపునేని రామచంద్రరావు పిలుపుమేరకు, జిల్లా బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 'మహాధర్నా' ఉద్రిక్తంగా, అత్యంత వైభవంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు తరలిరావడంతో కలెక్టరేట్ ప్రాంగణం కాషాయమయంగా మారింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ధర్నాలోని ప్రధాన డిమాండ్లు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లోనే తీవ్ర అవినీతి పాలనకు తెరలేపిందని, ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చడంలోనూ పూర్తి స్థాయిలో విఫలమైందని మండిపడ్డారు.రైతులు, భూ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న 'భూ భారతి' ల్యాండ్ రికార్డుల విధానం నుంచి 22ఎ సెక్షన్‌ను తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేద విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటోందని, నిలిచిపోయిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరిన్ని ఉద్యమాల రూపంలో తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.?ఈ భారీ మహాధర్నా కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రముఖ నాయకులతో పాటు చింతకాని మండల బీజేపీ నాయకులు కొండా గోపి, ఇమ్మడి సత్యనారాయణ, గోదా మంగయ్య, కొండ వెంకన్న, అనగాని రామారావు, ముంత అంజన సిద్ధార్థ, వేముల ఎల్లయ్య, పర్సగాని ఎల్లయ్య, పల్లి రాజు మరియు తదితర మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను దిగ్విజయం చేశారు.

మధిరలో 'చలో ఖమ్మం' జనసేన తెలంగాణ శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ...

ఖమ్మంలో జరగబోయే సభను దిగ్విజయం చేయాలి: జనసేన మధిర నియోజకవర్గ నాయకులు...

మధిర సెప్టెంబర్ 10 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్:

ఈ నెల 13వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన 'చలో ఖమ్మం' జనసేన తెలంగాణ శంఖారావం కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను మధిర నియోజకవర్గ ముఖ్య నాయకులు గురువారం సంయుక్తంగా విడుదల చేశారు. జనసేన పార్టీని తెలంగాణలో మరింత బలోపేతం చేసే దిశగా ఈ శంఖారావం సభ రూపుదిద్దుకుందని నాయకులు పేర్కొన్నారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఖమ్మంలో ఈ భారీ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గం నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు మరియు సమ్మోహిత ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ 'శంఖారావం' సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ పిఓసి మెంబర్ తాళ్లూరి దేవిడ్, అనుముల నరేష్, తోట దీపకాల, పగడాల పవన్ కుమార్, ఈశ్వర్, శ్రీను, ఎస్.కే. ఫరీద్, తోట రమేష్, దేవినేని వెంకటేష్, చైతన్య, తోట వెంకటరమణ, వెంకటేశ్వర్లు తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం..

చైనాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. కింగ్‌డావో బీహై షిప్‌యార్డ్‌లో మరమ్మతుల నిమిత్తం నిలిపి ఉంచిన ఒక కార్గో నౌకలో భారీగా మంటలు చెలరేగాయి. ఈ విషాద ఘటనలో సుమారు 20 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. లైబీరియా జెండాతో ఉన్న 'ఓషన్ మెలోడీ' అనే కార్గో నౌకను మరమ్మతుల కోసం షిప్‌యార్డ్‌కు తీసుకువచ్చారు. పనులు జరుగుతున్న క్రమంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. ప్రమాదం సంభవించిన సమయంలో నౌకలో మొత్తం 42 మంది సిబ్బంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదంపై చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ప్రమాదానికి గల కారణాలపై తక్షణమే దర్యాప్తు

పెంజర్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్

షాద్‌నగర్, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు మరింత మేలు జరుగుతుందని కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు, సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ గౌస్, జీపీఓ దామోదర్, డీలర్ రాజేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

ఫ్యూచర్ లేని సిటీ...

రంగారెడ్డి జిల్లా: ఫ్యూచర్ సిటీ ఓ మిథ్య అని, దానికి ఎలాంటి ఫ్యూచర్ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు వ్యాఖ్యానించారు. ఫార్మాసిటీ పేరుతో సేకరించిన భూముల్లో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు చెల్లవని, ఫ్యూచర్ లేని సీఎం..తన సోదరులతో కలిసి ఆడుతున్న రియల్ ఎస్టేట్ నాటకంలో బలిపశువులు కావొద్దని విజ్ఞప్తి చేశారు. 'పెట్టుబడులు పెట్టి మోసపోవొద్దు. ఏటా రూ.లక్ష కూడా టర్నోవర్ లేని సీఎం సోదరుడు కొండల్‌రెడ్డికి చెందిన టెస్సెరాక్ట్ కంపెనీకి రూ.250 కోట్లు విలువ చేసే భూములను రూ.7 కోట్లకే కట్టబెట్టడంపై కోర్టులను ఆశ్రయిస్తాం.

ఎనుముల అన్నదమ్ముల దోపిడీని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలిపెట్టబోం..'అని అన్నారు. గురువారం మహేశ్వరం మండలం తుక్కుగూడ ఫ్యాబ్‌సిటీ (ఈసిటీ)లో టెస్సెరాక్ట్ కంపెనీకి కేటాయించిన భూములను బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం పరిశీలించింది. ఆ కంపెనీకి భూ కేటాయింపులపై నిరసన వ్యక్తం చేసింది. అనంతరం పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మాట్లాడారు.

ఇందులో న్యాయపరమైన చిక్కులు ఉన్నాయి..

'ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ మాయాజాలం నడుపుతోంది. వాస్తవానికి ఫార్మాసిటీ కోసం నిర్దిష్ట షరతులతో భూసేకరణ జరిగింది. ఆ భూములను ఇప్పుడు ఇతర కార్యకలాపాలకు వినియోగించడం చట్టపరంగా ప్రశ్నార్థకం. ఫ్యూచర్ సిటీ భవిష్యత్తుపై న్యాయపరమైన చిక్కులు ఉన్నాయి. పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామిక వేత్తలు ఈ న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. రేపు కోర్టులో ఈ భూములపై వివాదాలు తలెత్తితే నష్టపోయేది పారిశ్రామికవేత్తలే.

పూర్తి వివరాలు ప్రజల ముందుంచాలి

ఈ భూ కేటాయింపుపై ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలి. సీఎం కుటుంబ సభ్యులకు ప్రభుత్వ భూములు, రాయితీలు, మినహాయింపులు ఇవ్వడం అధికార దుర్వినియోగం కాదా? ప్రయోజనాల సంఘర్షణ కాదా? కుటుంబ పాలన కాదా? ఒకవైపు సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి.. మరోవైపు పారిశ్రామికవేత్త ఎనుముల జగదీశ్వర్‌రెడ్డిల మధ్య రూ.1,000 కోట్ల పెట్టుబడి ఒప్పందం. దానికి మళ్లీ ప్రభుత్వ రాయితీలు, ప్రభుత్వ భూములు, మినహాయింపులు ఇవ్వాలా? సీఎం సోదరుడి సంస్థ ఇజ్రాయెల్ ఇన్వోవేషన్ ఎకో సిస్టమ్‌తో చేసుకున్న ఒప్పందంపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

బీజేపీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు స్పందించడం లేదు?

అనామక కంపెనీకి విలువైన భూములు కేటాయించిన వ్యవహారంపై బీజేపీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు స్పందించడం లేదు? ఈడీ, ఐటీ, సీబీఐలు మాపై కేసులు పెట్టడానికే ఉన్నాయా? అధికారంలో ఉన్నవారి వ్యవహారాలు వారికి ఎందుకు కనిపించడం లేదు? తెలంగాణ..కాంగ్రెస్‌కు ఏటీఎంగా మారిందని ప్రధాని, కేంద్ర హోంమంత్రి ఆరోపిస్తున్నారు. తెలంగాణను కొల్లగొడుతున్నారని ఆరోపిస్తున్నప్పుడు దొంగలను పట్టుకోవాల్సిన హోం మంత్రి ఎక్కడున్నారు? ఇంత పెద్ద వ్యవహారం జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు కేంద్ర ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలకు లోబడి ఉంటాయి. ఈ రంగంలోనూ అధికారానికి దగ్గర గా ఉన్న కుటుంబాలకు ప్రయోజనాలు కల్పిస్తున్నారన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రేవంత్‌రెడ్డి కుటుంబానికి చెందిన సంస్థలతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి చెందిన సంస్థలు కూడా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలోకి రావడంపై పూర్తి వివరాలు వెల్లడించాలి.

సామాన్యులకు కూడా ఇలాగే భూములు ఇస్తారా?

భూ కేటాయింపుల్లో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తే సామాన్యులు, యువత, రైతులకు కూడా ఇదే తరహాలో ప్రభుత్వ భూములు, రాయితీలు ఇవ్వాలి. మేము లక్ష రూపాయల మూలధనంతో పెట్టుబడి పెడతామని వస్తే కోట్ల విలువైన స్థలం ఇస్తారా? మాకు కూడా ఇదే రాయితీలు, మినహాయింపులు ఇస్తారా? ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలిపెట్టబోం. అవసరమైతే ప్రజా కోర్టును ఆశ్రయిస్తాం, రంగారెడ్డి జిల్లాలోని ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి భూకేటాయింపులు, ఫ్యూచర్ సిటీ పేరుతో జరుగుతున్న వ్యవహారాలను ప్రజలకు వివరిస్తాం..'అని కేటీఆర్ అన్నారు.

'సర్'తో ప్రమాదం!

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా పరిగణించాలని, అర్హులైన వారి ఓటు హక్కును కాపాడాలని సూచించారు. గురువారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశం జరిగింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబుతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ భేటీలో పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం కాగానే మాజీ ఎమ్మెల్యేలు కొమ్మిడి నరసింహారెడ్డి, వంగా సుబ్బారావు, జి.సిద్ధయ్యల మృతికి సీఎల్పీ సంతాపం తెలిపింది. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు.

'ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోంది. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా చూపెడుతున్నారు. కానీ ఓటర్ల సంఖ్య మాత్రం 88 కోట్లే అంటున్నారు. అంటే దాదాపు 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయి. ఈ 15 కోట్ల ఓట్ల తొలగింపు కారణంగా పొంచి ఉన్న ప్రమాదాన్ని అంచనా వేయగలగాలి. ఆ ప్రమాదం మన దరిదాపులకు రానీయకుండా మీరే జాగ్రత్త పడాలి. మీ ప్రవర్తన రెండోసారి గెలుపుపై ప్రభావం చూపుతుంది. మీ వ్యక్తిగత పనితీరు మీ గెలుపోటములను ప్రభావితం చేస్తుంది. ఎస్ఐఆర్ కోసం నేను రెండు రోజులు కొడంగల్‌లోనే ఉన్నా. ఎమ్మెల్యేలందరూ అలానే ఫోకస్ పెట్టాలి. తెలంగాణలో జరిగిన జనగణన దేశానికి రోల్‌మోడల్. రాష్ట్ర నమూనాను దేశ వ్యాప్తంగా జనగణనలో చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి.

అధికారం పోయినా అహంకారం పోలేదు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి రాష్ట్ర ప్రజలకు వివరించాలి. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తుంటే ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన సభ జరగకుండా కుట్ర చేశారు. అధికారం పోయినా వారికి అహంకారం పోలేదు. పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించి మూడు రోజుల పాటు సభ సజావుగా జరగకుండా చేశారు. అధికారులపై అనుచితంగా వ్యవహరించారు. మహిళా అధికారుల ముందు టీ షర్టులు విప్పి ఇబ్బంది కలిగించారు. సభాపతిని అత్యంత అభ్యంతరకరంగా దూషించారు. దళితులు నిరసన తెలిపేందుకు వెళ్లిన నేలను శుద్ధి చేసి అవమానపర్చారు. అయినా ప్రతిపక్షం కుట్రలను బలంగా తిప్పికొట్టడంతో పాటు ఆ కుట్రను ప్రజలకు తెలియజేయగలిగాం..'అని సీఎం అన్నారు. కుట్రను తిప్పికొట్టారంటూ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అభినందించారు.

అసెంబ్లీలో పనితీరు ఆధారంగానే పదోన్నతులు

'అసెంబ్లీలో జరిగిన ఘటనల గురించి ఫ్లాష్ సర్వే చేయించా. అందులో కాంగ్రెస్‌కు చాలా పాజిటివ్‌గా వచ్చింది. మనం ఏం చేస్తున్నామో ప్రజలు గమనిస్తుంటారు. కాంగ్రెస్ సభ్యులు లాబీల్లో తిరగడం కాదు. అసెంబ్లీలో హాజరు తగ్గకుండా చూసుకోవాలి. సభ జరిగినన్ని రోజులు ఖచ్చితంగా హాజరు కావాలి. చర్చల్లో పాల్గొనాలి. నియోజకవర్గాల సమస్యలు ప్రస్తావించాలి. ప్రజలిచ్చిన హోదాను సరైన విధంగా ఉపయోగించుకోకపోతే భవిష్యత్తులో రాజకీయంగా రాణించలేరు. అసెంబ్లీలో పనితీరు ఆధారంగానే పదోన్నతులు వస్తాయి. సభలో అందరికీ వెసులుబాటుగా ఉండడం కోసం అత్యంత చారిత్రక భవనంలో శాసనమండలి నిర్వహిస్తున్నాం. అసెంబ్లీలో దుద్దిళ్ల శ్రీపాదరావు పేరిట సెంట్రల్ హాల్ ఏర్పాటు చేశాం.

22ఏలో కోటి ఎకరాలు అవాస్తవం

22ఏ అనేది అభూత కల్పన మాత్రమే. ఈ జాబితాలో కోటి ఎకరాలు ఉన్నాయని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉన్న భూములే ఇప్పుడూ ఉన్నాయి. ప్రైవేటు వివాదాలున్నవి కేవలం 3 లక్షల ఎకరాలు మాత్రమే. ధరణిలో భారీ ఎత్తున అరాచకాలు చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోనే బీఆర్ఎస్ నేత ఒకరి పేరిట వెయ్యి ఎకరాలు ఎక్కించుకున్నారు. వీటన్నింటిపైనా విచారణ చేయిస్తున్నాం. అన్నీ ఒకొక్కటిగా బయటకు వస్తాయి. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సహకారంతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎల్‌నినో కారణంగా వచ్చే 10 నెలలు కూడా ఇబ్బంది ఉంటుంది. కరువు వచ్చే ప్రమాదం ఉంది. ఎమ్మెల్యేలు సాగునీటిపై కాకుండా తాగునీటిపై ఫోకస్ చేయాలి. కొందరు కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎదిగి అదే కాంగ్రెస్ పార్టీకి నష్టం చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోతే సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలు రాష్ట్ర స్థాయి నేతలుగా ఎదిగేవారా?'అని సీఎం ప్రశ్నించారు. వెయ్యి రోజుల పాలనకు సహకరించిన సీఎల్పీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ఇంటింటికీ పథకాల ప్రచారం జరగాలి: భట్టి విక్రమార్క

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సభ్యులందరం కలిసి పనిచేస్తే కుట్రలను ఎలా ఛేదించగలమో చేసి చూపించామని అన్నారు. బీఆర్ఎస్ నేతల తీరు, వారి భాష, వివక్ష పూరిత కార్యకలాపాల గురించి రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేసి కట్టడి చేయగలిగామని అన్నారు. అందరం ఒకటే మాట, ఒకటే బాటగా ఇదే పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేసుకోవడంలో వెనుకబడుతున్నామన్నారు. సరైన విధంగా ప్రచారం చేసుకుంటే ఆ ప్రవాహంలో ప్రతిపక్షాలు కొట్టుకుపోతాయని చెప్పారు. ప్రజా ప్రభుత్వం చేసిన పనులను ప్రతి గ్రామంలో ఇంటింటికీ ప్రచారం చేయాలని కోరారు.

తెలంగాణలోనే సామాజిక న్యాయం: పీసీసీ చీఫ్

సామాజిక న్యాయం తెలంగాణలోనే అమలవుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ బీసీ కాకపోయినా బీసీలకు రిజర్వేషన్ల కోసం ముందుకొచ్చారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సహకరించడం లేదని విమర్శించారు. కాగా రాష్ట్రంలో పరిస్థితులను పలువురు మంత్రులు సీఎల్పీకి వివరించారు. ఎల్‌నినో ప్రభావం, నీటి సమస్యపై మంత్రి ఉత్తమ్, జనగణనలో బీసీ కాలమ్ గురించి పొన్నం, 22ఏ భూముల జాబితా గురించి పొంగులేటి, పాలిటెక్నిక్ విద్యార్థుల అంశంపై మంత్రి వివేక్‌లు వివరించారు.

యాష్కీకి సీఎం శుభాకాంక్షలు

ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా ఎంపికైన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సీఎల్పీ సమావేశం అనంతరం.. అసెంబ్లీ కమిటీ హాల్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు యాష్కీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

నినాదాల హోరు.. పాటల జోరు

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, ఎల్.రమణ, దాసోజు శ్రవణ్, శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంసీ కోటిరెడ్డి, వాణీదేవి, నవీన్‌రావు తదితరులు వెల్‌వైపు దూసుకొచ్చారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చకు పట్టుబట్టారు. ప్లకార్డులు తీసేయాలని చైర్మన్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా వెనక్కి తగ్గలేదు.

నినాదాల హోరు

'కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాడదాం..ముఖ్యమంత్రి భూ దోపిడీ నశించాలి..సీఎం కుటుంబ సభ్యులకు కేటాయించిన భూములను రద్దు చేయాలి..22ఏ నిషేధిత భూముల అంశంపై వెంటనే చర్చ చేపట్టాలి..'అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదా లు చేశారు. వారు చైర్మన్ పోడియం వద్దకు వెళ్లకుండా మార్షల్స్ అడ్డుకున్నారు. ఈ సమయంలో శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు జోక్యం చేసుకున్నారు. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే సభ మర్యాద పాటిస్తూ నిబంధనలు పాటించాలని సూచించారు. మరోవైపు ప్రశ్నోత్తరాలు కొనసాగించడంతో బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దే నిలబడి తమ నిరసన కొనసాగించారు. దేశపతి శ్రీనివాస్, గోరటి వెంకన్న కాంగ్రెస్ పార్టీ విధానాలు, సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నిరసన పాట లు పాడారు. దీనికి మిగిలిన ఎమ్మెల్సీలు చ ప్పట్లతో కోరస్ ఇచ్చారు. దీంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. చైర్మన్ వారించినా బీఆర్ఎస్ సభ్యులు వెనక్కి తగ్గలేదు. అయినా ప్రశ్నోత్తరాలను కొనసాగించారు.

నినాదాల కాగితం ప్రదర్శించిన శంభీపూర్ రాజు

ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.. తీన్మార్ మల్లన్న పక్క సీటులోకూర్చుని అకస్మాత్తుగా తన జేబులోంచి 'బామ్మర్దికి అమృత్ టెండర్లు, తమ్ముడికి రావిరాల భూములు.. రైజింగ్ ఎనుముల ఫ్యామిలీ'అని నినాదాలు రాసి ఉన్న కాగితాన్ని ప్రదర్శించారు. దీనిపై చైర్మన్ గుత్తా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యులు తమ స్థానాల్లో కూర్చుంటే ప్రశ్నోత్తరాల తర్వాత వాయిదా తీర్మానంపై చర్చించే అవకాశం ఇస్తానని ప్రకటించారు. కాసేపటి తర్వాత ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో..22ఏ అంశంపై బీఆర్ఎస్ ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరిస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించి బయటకు వెళ్లిపోయారు.

జల విద్యుత్ ప్రాజెక్టులపై సోలార్ విద్యుత్

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. త్వరలో స్పష్టమైన ప్రకటన చేస్తామన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల, శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల, కుమురంభీం, పాలేరు, వైరా, మల్లన్నసాగర్, ఎల్ఎండీ, మిడ్‌మానేరు, పోచారం వంటి జలాశయాలను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. సాధారణ సోలార్ ప్రాజెక్టులతో పోలిస్తే ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు వ్యయం ఎక్కువ అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) కింద మెగావాట్‌కు రూ.కోటి వరకు సహాయం అందించే పథకాన్ని ప్రకటించినా, అందులో కొన్ని ఇబ్బందులున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని భట్టి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు 15 వేల మెగావాట్ల గరిష్ట డిమాండ్ ఉంటే, ఈ నెల 9వ తేదీన అది 19 వేల మెగావాట్లకు చేరిందన్నారు.

సోలార్ గ్రిడ్ ఏర్పాటు

అమ్రాబాద్‌లో సోలార్ పైలెట్ ప్రాజెక్టు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని భట్టి వెల్లడించారు. 80 గ్రామాలను పూర్తిగా సోలరైజ్ చేసి, అక్కడ మైక్రో గ్రిడ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ కింద గతంలో పంపిణీ చేసిన సుమారు 6.70 లక్షల ఎకరాలను కూడా సౌర విద్యుత్ ప్రోత్సాహానికి వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. 'ఇందిరా సౌర గిరి జల వికాసం'పేరుతో పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

వైఎస్ పేదల కోసం గుర్తించిన స్థలాలు నెల రోజుల్లో ఇస్తాం

హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిరుపేదలకు ఇవ్వడానికి గుర్తించిన ప్రభుత్వ స్థలాలను లేఅవుట్ చేసిన వాటిని నెల రోజుల్లో పేదలకు ఇచ్చే ప్రయత్నం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శాసనసభలో గురువారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అంశాన్ని పలువురు సభ్యులు లేవనెత్తారు. సభ్యుల సందేహాలకు మంత్రి సమాధానమిస్తూ, 2024లో రాష్ట్ర ప్రభుత్వం సర్వే పూర్తి చేసి, ఆవాస్ యోజన అర్హత కలిగిన 11,56,929 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు తెలిపారు. ఇది ఇప్పటికే పెండింగ్‌లో ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 8 లక్షల ఇళ్లకు రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. భవిష్యత్‌లో అర్హులకు మూడు, నాలుగో విడతలో కూడా ఇళ్లు ఇవ్వాలని ఆలోచిస్తోందని తెలిపారు.

సమస్యలున్నాయి: రాజగోపాల్‌రెడ్డి

చిన్న చిన్న కారణాల వల్ల అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం లేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బతుకు దెరువు కోసం వాహనాలు కొనుక్కొన్నారని, అవి ఎప్పుడో పోయాయని, వారిని అనర్హులను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇళ్లు ఇస్తున్నామనేది కాదని, ఎంతమంది అర్హులకు ఇస్తున్నామన్నదే ముఖ్యం కావాలన్నారు. చర్చలో మనోహర్‌రెడ్డి, అక్బరుద్దీన్, మేడేపల్లి సత్యం, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

అగ్రి పాలిటెక్నిక్ కాలేజీలను మెరుగుపరుస్తాం: మంత్రి తుమ్మల

రాష్ట్రంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీలను ఆధునీకరిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 11 ప్రైవేటు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రభుత్వం తనిఖీలు నిర్వహించిందని, ఇందులో ఆరు ప్రైవేటు కాలేజీల అనుబంధాన్ని రద్దు చేశామన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. ప్రమాణాలు లేని కాలేజీల అనుమతి రద్దు చేశామని, కొన్ని కాలేజీల్లో ప్రమాణాల పరిశీలనకు ఓ కమిటీని వేశామన్నారు. ఈ చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యే మదనమోహన్ మాట్లాడుతూ, సరైన ప్రమాణాలు లేకుండా వ్యవసాయ కాలేజీలకు అనుమతి ఇవ్వొద్దని చెప్పారు.అవసరమైన ఫ్యాకల్టీ ఉండాలని కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. కొత్త వంగడాలు, సరికొత్త వ్యవసాయ విధానాలపై ఆధునిక లేబొరేటరీలతో పరిశోధనలు జరగాలని మధుసూదన్‌రెడ్డి కోరారు. చర్చలో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు కూడా పాల్గొన్నారు.

హజ్‌హౌస్‌పై స్పష్టత ఇవ్వాలి: అక్బర్

హజ్‌హౌస్‌లో సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు. ఇతరులను మనం అనుసరించాల్సిన అవసరం లేదని, బెంగళూరులోని హజ్‌హౌస్‌ను ఉద్దేశించి అన్నారు. పహాడీషరీఫ్ వద్ద కొత్త హజ్‌హౌస్ నిర్మాణంపై అక్బర్ పలు ప్రశ్నలు వేశారు.

వెంకమ్మగూడ గ్రామంలో ఇంటింటా పోషణ సంబరాలు.. విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

పోషణ లోపం నిర్మూలనకు ప్రతి
ఒక్కరూ కృషి చేయాలి సర్పంచ్ గొర్లపల్లి అశోక్
షాద్‌నగర్, సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి):

జాతీయ పోషణ మాసం సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెంకమ్మగూడ గ్రామంలో ఇంటింటా పోషణ సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ పాల్గొని ప్రజలకు పోషకాహారం, పరిశుభ్రత, తాగునీరు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. పోషణ లోపం లేని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వెంకమ్మగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు మహేశ్వరి, ఓబీ అధ్యక్షురాలు బుయ్యని రూపమ్మ, వీఓఏ అధ్యక్షురాలు మానస ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ గొర్లపల్లి అశోక్ విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డే యాదయ్య, వార్డు సభ్యులు మొగిలిగిద్ద మీనా అశోక్, తిగపూర్ సునీత రాజు, గొర్లపల్లి స్వప్న విజయ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కుమ్మరి సాములయ్య, మాజీ వార్డు సభ్యుడు మాల నరసింహ, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు మన్నెమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, గొరిగే వెంకటేష్, మొగిలిగిద్ద గణేష్, బుయ్యని వేణుగోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై షీ టీమ్స్ అవగాహన పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్

ఫ్యూచర్ సిటీ పరిధిలో మహిళల సాధికారత, భద్రత కోసం తెలంగాణ పోలీస్ షీ టీమ్స్ అందిస్తున్న సేవలపై కూడా అవగాహన కల్పించారు. వేధింపులు లేదా దౌర్జన్యానికి గురైన వారు మౌనంగా ఉండకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రతకు తమ వంతు సహకారం అందిస్తామని, గౌరవం, స్వేచ్ఛ, న్యాయం కోసం అందరూ కలిసి సురక్షితమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో సహాయం కోసం 6712671000 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

భక్తి భావంతో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి



కొత్తూర్ ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్
చేగూర్‌లో ఘనంగా గణేశుడి ఆగమనం
షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 10 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో వినాయక చవితి వేడుకలకు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సాయిబాబా ఆలయ ఆవరణలో హనుమాన్ సాయి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గణేశుడి ఆగమనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తూర్ ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ హాజరై గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం. శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. చేగూర్ గ్రామంలో పెద్ద ఎత్తున గణేశుడి ఆగమనం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత ఆధ్యాత్మిక చింతనతో, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా భక్తి భావంతో వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.ప్రజలందరూ ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకునేలా నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వ శాఖల సంబంధిత అధికారుల సహకారం అందిస్తామని తెలిపారు. గణేశుడి ఆగమనం కార్యక్రమంలో రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ అన్నారం నరసింహ గౌడ్ బంటారం మల్లేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఎం యాదగిరి గౌడ్, రిపోర్టర్ బంటారం బాలరాజు గౌడ్, ఎం అశోక్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, హనుమాన్ యూత్ సభ్యులు ఎం కిరణ్ గౌడ్, అన్నారం మహేష్ గౌడ్, నరేష్, గడియ శ్రీకాంత్ గౌడ్, ఎం ప్రణవ్ గౌడ్, ఎం రాజేష్ గౌడ్, పవన్, ఆర్ కార్తీక్ గౌడ్, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రిజిస్టర్డ్ పార్టీగా టీవీకే
ఈసీ అధికారిక గుర్తింపు

నటుడు నుంచి రాజకీయ నాయకుడిగా మారిన తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ ఎన్నికల సంఘం కీలక గుర్తింపు ఇచ్చింది. ఆయన నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)ను తమిళనాడు, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల్లో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా ఈసీ గుర్తించింది. అంతేకాదు, పార్టీకి 'విజిల్' ఎన్నికల గుర్తును కేటాయించింది. ఈ పరిణామంపై సీఎం విజయ్? హర్షం వ్యక్తం చేశారు. పార్టీకి అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీవీకే రాజకీయ ప్రస్థానంలో ఇది కీలక మైలురాయిగా అభివర్ణించారు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన టీవీకే, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలను విజయ్ ప్రస్తావించారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ ఎదుగుదలను అపూర్వ అద్భుతంగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు రావడం ద్వారా టీవీకేను అతిపెద్ద పార్టీగా ప్రజలు నిలబెట్టారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును గౌరవిస్తూ, ప్రజాస్వామ్య శక్తుల సహకారంతో నిజాయితీ, అవినీతి రహిత పాలన అందించేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తమపై ప్రజల ఉంచిన నమ్మకాన్ని నిరంతర ప్రజాసేవ ద్వారా నిలబెట్టుకుంటానని తెలిపారు.

'లౌకిక సామాజిక న్యాయమే మార్గం'

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తరించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే పాలన అందించడమే తమ లక్ష్యమని విజయ్? పేర్కొన్నారు. పారదర్శక పాలన, జవాబుదారీతనానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సంక్షేమం తమ ప్రభుత్వ విధానాల్లో కీలకంగా ఉంటాయని స్పష్టం చేశారు. టీవీకే రాజకీయ సిద్ధాంత మార్గంలో లౌకిక సామాజిక న్యాయంకు ప్రాధాన్యత ఉంటుందని విజయ్? తెలిపారు. ఈ లక్ష్యంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తామని చెప్పారు. పార్టీ తొలి ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా పనిచేసిన తమిళ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ప్రచార నిర్వాహకులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

నీటి లీకేజీ కారణంగా ఇబ్బందులు పరిష్కారం కోసం అధికారులకి రామప్రభు వినతి..

తెలుగుజ్యోతి మియాపూర్:

గత కొన్ని రోజులుగా మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద గల అంగరా రెస్టారెంట్ ముందు వాటర్ లీకేజీ కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి గురువారం రోజు ఉదయం అట్టేపల్లి రామప్రభు స్వయంగా సమస్య ఉన్నప్రాంతాన్నిసందర్శించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యను పరిశీలించిన అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ 3, 4 రోజుల్లో వాటర్ లీకేజీ సమస్యను పూర్తిగా క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్య లు కనిపిస్తే చాలు పరిష్కారం కోసం ముందుండే నాయకుడు రామప్రభు అని పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం..
పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ
6,500 మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ ప్రారంభం
తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6,500 మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివేకానంద నగర్‌లోని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రజలు మట్టి వినాయకులను పూజించి, చెరువులు కలుషితం కాకుండా చూడాలని సూచించారు. చెరువులను సంరక్షించడంతో పాటు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని గాంధీ అన్నారు. ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది 6,500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు బసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సింగదాసరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వారి ఆదేశానుసారం రేపు సంగారెడ్డిలో ధర్నా.

తేదీ ,11బి 09 బి2026 శుక్రవారం సమయం
ఉదయం 11 గంటలకు సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా.

తెలుగు జ్యోతి దినపత్రిక
సెప్టెంబర్ 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం రేపు శుక్రవారం సమయం ఉదయం 11 గంటలకు సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించబడును అని డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి తెలియజేశారు. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మరియు నాయకులు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం డిసిసి అధ్యక్షులు శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి తెలియజేశారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223